ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 11.10.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది. రాష్ట్రంలో విద్యాశాఖను మరింత బలోపేతం చేసేందుకు కొత్త నియామకాలు జరుపుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు.
2. మూసీ నది తీర అభివృద్ధి ప్రాజెక్టుకు అంతర్జాతీయ ఆర్థిక సహాయం కోరాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది.
3. కూల్చివేతలు లేకుండా మూసి సుందరీకరణ ప్రాజెక్ట్ చేపట్టాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
4. బ్యాంకులు, బ్యాంకింగ్ ఏతరఆర్థిక సంస్థలతో సహా చెల్లింపుల సేవలు అందించే అన్ని సంస్థలు దివ్యంగులకు మరింత తేలికగా తమ డిజిటల్ పేమెంట్ పద్ధతి పని చేసేలా సమీక్ష జరపాలని రిజర్వు బ్యాంకు కోరింది.

CM-SCHOOL: రాష్ట్రంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రారంభించింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలు ఉండగా ప్రభుత్వం ఓకే చోట వాటిని సమీకృతం చేయాలని నిర్ణయించింది. మొదటి విడతలో 28 నియోజకవర్గాల్లో ఈరోజు ఈ అత్యాధునిక గురుకులాలకు ముఖ్యమంత్రి, మంత్రులు శంకుస్థాపనలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని కొందుర్గ్ లో యంగ్ ఇండియా సమీకృత పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత రెడ్డి... పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యాశాఖను ప్రక్షాళన చేస్తామని మరింత బలోపేతం చేసేందుకు కొత్త నియామకాలు జరుపుతున్నామని ఆయన తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. కొత్తగా నిర్మించనున్న యంగ్ ఇండియా గురుకుల పాఠశాలలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారు. ప్రత్యేకంగా క్రీడా

మైదానాలు ఈ పాఠశాలలు కలిగి ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల కోట్ల రూపాయల ఖర్చుతో ఈ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు.

## SCHOOL-BHATTI:

ఖమ్మం జిల్లా లక్ష్మీపురంలో సమీకృత గురుకుల పాఠశాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం విద్యకి, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తుందని ఆయన చెప్పారు. 5 వేల కోట్ల రూపాయలను ఈ ఏడాది గురుకుల పాఠశాలల నిర్మాణంపై ఖర్చు చేస్తారని, విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన చెప్పారు.

**PTC, NLG**

## SCHOOL-PONGULETI:

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పనులకు ఖమ్మం గ్రామీణ మండలంలోని పుణ్యక్కల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన 125 కోట్ల రూపాయల నుంచి 150 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసి పేద ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య లభించేలాగా యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలో నిర్మిస్తున్నారని చెప్పారు. ఈరోజు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నారని భవిష్యత్తులో ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఈ పాఠశాలలో నిర్మిస్తారని ఆయన చెప్పారు.

## SCHOOL- NLG:

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో గంధం వారి గూడెంలో 300 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలకు రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంగ్లీష్ తెలుగు మీడియంలో విద్యనందించేందుకు ఈ పాఠశాలలు ప్రారంభించామని ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ఎటువంటి వివక్షా లేకుండా విద్య అందుకుంటారని ఆయన చెప్పారు.

## SCHOOL-PONNM:

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి గ్రామంలో సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.

## TSPSC:

గ్రూప్-3 పోస్టుల నియామకానికి పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తారని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. పరీక్షలకు వారం రోజుల ముందు హాల్ టికెట్లు అందుబాటులోకి వస్తాయి మోడల్ ఆన్సర్ బుక్ లెట్స్ ను ఇప్పటికే వెబ్సైట్లో పెట్టినట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలియజేసింది.

**MUSI-AID:**
మూసీ నది తీర అభివృద్ధి ప్రాజెక్టుకు అంతర్జాతీయ ఆర్థిక సహాయం కోరాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పనులకు 40 వేల కోట్ల నుంచి 60 వేల కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ పట్టణ ముఖచిత్రాన్ని పరివర్తనం చేసేందుకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు లేదా జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ నుంచి నిధులు అందవచ్చునని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్మార్ట్ సిటీస్ పథకం కింద మూసి ప్రాజెక్ట్ కు నిధులు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. ప్రాజెక్టు విజయవంతం అయ్యేలా చూసేందుకు ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థల నుంచి అదనపు ఆర్థిక సహాయం కోరాలని భావిస్తోంది పర్యావరణ సుస్థిరతతో పట్టణ అభివృద్ధి సాధించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

**KISHAN REDDY:**
మూసి సుందరీకరణ ప్రాజెక్టు హైడ్రా అంశంపై భారతీయ జనతా పార్టీ పేదల ప్రజలకు మద్దతు కొనసాగిస్తుందని కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి ఈరోజు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని మూసి సుందరీ కరణ ప్రాజెక్టు రీ డిజైన్ చేయాలని ఆయన సూచించారు. హైదరాబాదులో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన బాధితులతో చర్చలు జరిపి వారి ఆమోదం తీసుకున్నకే ప్రాజెక్టు విషయంలో ముందుకు పోవాలని ఆయన చెప్పారు. నిర్మాణాలకు ప్రభుత్వమే ఒకసారి అనుమతి ఇచ్చిన తరువాత అవే నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సమచితం కాదని ఆయన అన్నారు. డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకీకరించిన తర్వాత మూసి నది ప్రాజెక్టు సుందరీకరణ గురించి ఆలోచించాలని కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ గురించి తన ప్రణాళికలను వెల్లడించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉంటే హైడ్రా ఇతర అంశాల గురించి బహిరంగ చర్చ జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కూడా ఆయన చెప్పారు.

**AIS:** తెలంగాణలో పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఐదుగురు ఐఏఎస్ నలుగురు ఐపీఎస్ అధికారులు తమను తెలంగాణ క్యాడర్ కు నియమించాలని కోరుతూ చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది.

ఐదుగురు ఐఏఎస్ అధికారులు, ముగ్గురు ఐపీఎస్ అధికారులు 2014లో రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర ప్రదేశ్ కేటాయించగా వారు కోర్టులో దీన్ని సవాలు చేసి తెలంగాణ క్యాడర్ కొత్త మనవి కేటాయించాలని కోరారు. అయితే కేంద్ర సిబ్బంది వ్యవహారాలు శిక్షణ శాఖ ఈ విజ్ఞప్తిని తోసుపుచ్చింది. అక్టోబర్ 16వ తేదీ కల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో చేరాలని వారిని ఆదేశించింది. ఐఏఎస్ అధికారులు 2004 బ్యాచ్ అధికారి వాకాటి కరుణ, 2006 బ్యాచ్ అధికారి రోనాల్డ్ రాస్, 1995 బ్యాచ్ అధికారి వాణి ప్రసాద్, 2010 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి, 2009 అధికారి ఎం ప్రశాంతిని, ఐపీఎస్ అధికారులు 1990 బ్యాచ్కి చెందిన అంజనీ కుమార్, 1994 బ్యాచ్ కి చెందిన అభిలాష బిష్ట్, 2011 బ్యాచ్కి చెందిన అభిషేక్ మహంతిలను సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అక్టోబర్ 16కల్లా రిపోర్ట్ చేయాలని ఆదర్శించింది.

**GOVERNOR:**
రేపు విజయదశమి సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రి పండుగ మనలో కొత్త సంతోషాన్ని ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమైన ఈ పండుగ ఎప్పటికీ ప్రజలకు స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుందని ఆయన అన్నారు.

## RBI – PSPs:

బ్యాంకులు, బ్యాంకింగ్ ఏతరఆర్థిక సంస్థలతో సహా చెల్లింపుల సేవలు అందించే అన్ని సంస్థలు దివ్యంగులకు మరింత తేలికగా తమ డిజిటల్ పేమెంట్ పద్ధతి పని చేసేలా సమీక్ష జరపాలని రిజర్వు బ్యాంకు కోరింది. ఈ సమీక్ష ఆధారంగా pos యంత్రాలతో సహా అన్ని చెల్లింపు ఉపకరణాల్లో అవసరమైన మార్పులు చేయాలనీ RBI ఒక ప్రకటనలో తెలియచేసింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన బ్యాంకింగ్ రంగానికి జారీ చేసిన ప్రమాణాలు, మార్గదర్శక సూత్రాలని అన్ని **PSP**లు పాటించాలని కేంద్ర బ్యాంకు పేర్కొంది. అయితే ఎటువంటి మార్పులు చేసినా, తన చెల్లింపు వ్యవస్థలో భద్తకి ముప్పు లేకుండా చూడాలని, భద్రతా విషయంలో రాజీ లేదని కూడా కేంద్ర బ్యాంకు పేర్కొంది. ఒక సమయబద్ధ ప్రణాళిక ప్రకారం ఈ సమీక్షను సమర్పించాలని RBI ఆదేశించింది.

**JANGOAN:**
జనగామ జిల్లా తొమ్మిదవ వ్యవస్థాపక దినోత్సవాలు ఈరోజు జరుపుకుంటున్నారు. జిల్లా సంయుక్త కార్యాచరణ కమిటీ కన్వీనర్ ఎం రాజు జిల్లా కేంద్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి స్మారక చిహ్నం

వద్ద పతాకావిష్కరణ చేశారు. జనగామ కార్యకర్తలపై ఉన్న కేసులను వెంటనే రద్దు చేయాలని ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కార్యకర్తలు నాయకులు ప్రజా సంఘాల నాయకులు కవులు కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## DRIP-WGL:

తక్కువ నీటితో ఎక్కువ పంట దిగుబడి సాధించేందుకు డ్రిప్ ఇరిగేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. దీని వల్ల నీటిని పొదుపు చేసి మరింత ఎక్కువ దిగుబడి పొందవచ్చునని ఆమె చెప్పారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామంలోనూ ఖిల్లా వరంగల్ మండలంలో స్తంభం పల్లె గ్రామంలోనూ కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన జరిపి డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను పరిశీలించారు. అధికారులు డ్రిప్ ఇరిగేషన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు ఇన్పుట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

## T-20-TRAFFIC:

భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య ఉప్పల్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రేపు జరగనున్న టి20 మ్యాచ్ దృష్ట్యా రాచకొండ పోలీసులు రేపు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 11:55 మధ్య ట్రాఫిక్ ఆంక్షలు ప్రకటించారు. లారీలు, దంపర్లు, ఆర్ఎంసి ట్రక్కులు, నీటి ట్యాంకర్లు మొదలైనవి వరంగల్ హైవే నుంచి చెంగిచెర్ల వైపు వచ్చే భారీ వాహనాలను చెంగిచెర్ల క్రాస్ రోడ్స్ చర్లపల్లి ఎస్ ఎఫ్ సి రోడ్డు వైపు మళ్ళిస్తారు. అదే విధంగా ఎల్బీనగర్ నుంచి నాగోల్ కి వచ్చే వాహనాలను నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి హెచ్ఎండిఏ బోడుప్పల్, చెంగిచెర్ల క్రాస్ రోడ్స్ వైపు మళ్ళిస్తారు. మల్లాపూర్ నుంచి వచ్చే భారీ వాహనాలను హబ్సిగూడ నుంచి చర్లపల్లి చెంగిచెర్ల వైపు మళ్ళిస్తారు.